# నోరు మెదపని న్యాయం



ఆకొండి సత్యనారాయణమూర్తి

సాయంకాలం అయిదయినా ఎండ తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. అంతవరకూ ఆఫీసులో ఫాన్‌కింద చల్లగాలి అనుభవించిన నాకు ఆఫీసువదలి బయట పడేటప్పటికి స్వర్గంలోంచి నరకంలోకి అడుగుపెట్టినట్టయింది. నిస్త్రాణగా కాళ్ళీడుస్తూ బయల్దేరాను

**ఇంతలో** కాంతారావ్ వెస్పా స్కూటర్ నన్ను దాటుకుని పోసాగింది కాంతారావ్ లక్కీ ఫెలో నావంక చిరునవ్వు నవ్వుతూ నడిపుకుపోయాడు అలా నవ్వడం అతనికో విలాసం నాకు స్కూటర్ లేదనే దెప్పిపొడుపు అందులో స్పష్టంగా కన

ఖరుస్తారు. నే నుండే ఇంటిప్రక్కనే అతనూ ఉంటున్నాడు. అయితేనేం ఒక్క మారుకూడా నన్ను ఇంటిదగ్గర డ్రాప్ చేస్తానన్న పాపాన పోలేదు. ఒక విధంగా అతన్ని అడగడానికి నా మన సంగీక రించదు కూడా. నా కొలీగ్స్ ఒకరిద్దరు లిఫ్ట్ అడగడం, అతను ఏ మాత్రం మొహమాటం లేకుండా తిరస్కరించడం జరిగింది. దాంతో వాళ్ళు తన్ని వేళా కోళం చెయ్యడం మొదలెట్టారు. అతడు వాళ్ల కోర్కెల్ని మన్నిస్తే ఏం చేద్దురో వచ్చేముందు శ్రీమతి చెప్పిన మాటలు గుర్తొచ్చి, ఓ బాటిల్ తీసుకుని బిల్ వ్రాయించాను.

స్టోర్స్ క్లర్క్ నాకు పరిచితుడు కావ డంతో కాసేపు ఆఫీసు గొడవలు చర్చిం చాడు. ఇక ఇంటికి పోదామని లేచాను.

ఇంతలో సీట్‌గా డ్రస్ చేసుకుని శ్రీమతితోసహా స్కూటర్‌మీద వస్తున్న కాంతారావ్ కనిపించాడు. "బుద్ధివచ్చేలా, ఒక్కటంటే, ఒక్కటి ....యాక్సిడెంట్ జరిగితేనో...." నాలో వక్రబుద్ధి తల

న్యాయానికి కళ్ళులేవు - ఇది మనుగడ వున్నంతకాలం
మన చుట్టు మెదిలే వాక్యం !
మరి ఈర్ష్య ? !

మరి వాళ్ళకు మల్లే నేనూ ఓ రోజున అడిగి లేదనిపించుకోవడ మెందుకు? స్థోమత ఉంటే ఒకటి కొనుక్కోవాలి గాని. అతడ్ని దేబిరించడం మంచిది కాదని తోచింది.

కాంతారావ్‌ది చాలా రాష్ డ్రైవింగ్. అప్పటివరకూ ఆక్సిడెంట్ ఏమీ జరగక పోవడంతో అతనిగర్వం మరి కాస్త ఇనుమడించింది.

బజారమ్మటనడుస్తున్న నాకు స్టోర్స్‌లో కొత్తగా వచ్చిన కిసాన్ స్క్వాష్‌బాటిల్స్ కనబడ్డాయి. ఆ వేళ ప్రొద్దుట ఆఫీసుకు పంచినది. నా నోట్లో ఏం శనిఉందో ఏమో! (కొందరు వాక్శుద్ధి అంటారు). సరిగా స్టోర్స్ ముందుకు వచ్చేసరికి దారిన పోతున్న ముసల్దాన్ని స్కూటర్ టైర్ గుద్దుకోవడం, నిముషాలమీద జరిగి పోయింది. జనం విపరీతంగా పోగ య్యారు. అందరూదృష్టి అక్కడే కేంద్రీక రిస్తూన్నా ఏకాభిప్రాయానికి రావడంలేదు. కొందరు స్కూటర్ వాలాది తప్పనీ, కొందరు ముసలిదానిదేతప్పని వాదించుకో సాగారు. నిజానికి కాంతారావ్‌దే తప్పు.

అది కాంతారావ్‌కు గొప్ప అనుభవం

పతిమంటీ పోగయి అతని స్థోమత, అంతేస్థూ లెక్క- చెయ్యకుండా "కళ్ళు మూసుకు నడిపాతని'', ''కాస్త ముందు చూసు వుండాలి. రోడ్డు మీదింకెవరూ నడవళ్ళక్కర్లేదా అసీ'' తలోకలాగా విమ ర్శించేసరికి అతనికి తల తిరిగిపోయిన ట్టయింది. అతని భార్యకూడా ఈ హఠా త్పరిణామానికి గాంభీర్యాన్ని కోల్పో యింది. కాంతారావ్ బ్రతిమాలుకునే ధోర ణిలో పడ్డాడు. ఎవరి ప్రాణం వాళ్ళకు విలువైనది. ముసల్దానికి కాలుమీద రక్తం కారసాగింది. కొంతమేర కమిలింది. ఆమె కాంతారావ్‌ను నోటి కొచ్చినట్టు శపించ సాగింది. కాంతారావ్ భార్య అవన్నీ వినలేను మొర్రోఅన్నట్టు చెవులు రెండుచేతుల్తో మూసుకుని తల అడ్డంగా ఆడిస్తోంది.

స్టోర్స్‌లోంచి చూస్తున్న నాకు అంతా చిద్విలాసంగా కనబడింది. నా పెదాలమీద ఓ వంకరనవ్వు మొలకెత్తింది. అప్పటి కప్పుడు సర్దిచెప్పినా ముసల్ది ఊరుకోవడం లేదు. గొంతుచించుకుని అరుస్తూనేవుంది.

దగ్గరున్న సెంటర్‌వరకూ పోయి అక్కడ డ్యూటీలోఉన్న కానిస్టేబుల్‌కు అంతా వివరించాను. మేము వచ్చేటప్పటికి గలాభా మరి కాస్త పెరిగింది. ప్రమాదం ఏ విధంగా జరిగినదీ విపులంగా నూ ఉత్సాహంగానూ చెప్తుకుపోతుంటే నా మొహం ఆశ్చర్యంగానూ, బాధగానూ మారిపోతోంది. కేసు బుక్ చేసుతున్న కానిస్టేబుల్ అవసరమైతే కోర్టులో సాక్ష్యం చెప్పాలన్నాడు. అతని ఓ. కే. చెప్పి ఇంటికి వచ్చేశాను.

మర్నాడు మామూలుగా ఆఫీసుకు వచ్చాను. నేను చేసిన ఘన కార్యాన్ని చెబుతుంటే కొలీగ్స్ ప్రశంసాపూర్వ కంగా విన్నారు. దీనంగావున్న కాంతా రావ్ మొఖం చూశాక నా ఉత్సాహం కొంచెం తగింది. స్కూటర్‌వున్న అతని అదృష్టానికి నేను అసూయ చెందానా? అందువల్లనే అతనికి అపకారం తల పెట్టానా? లేక ఒక పౌరుడుగా నా విధి నెరవేర్చానా? మధనపడే మనసుకు అలా చెయ్యడంలో నా తప్పేమీ లేదని. ఏదీ

---

● చాలా కాలానికి కలుసుకున్న స్నేహితుడితో అతను ఇలా అన్నాడు: "ఏరా నీవు చనిపోయ్యావనుకున్నానే!"

"ఎవరు చెప్పారు?'' అన్నాడా స్నేహితుడు.

''ఎవరూ చెప్పలేదు. ఇటీవల నీవు చాలా మంచివాడివని అందరూ అంటూంటే బహుశా చనిపోయి ఉండాలని నేను అనుకున్నాను!'' అన్నాడు అతను.

నిర్వహించిన వాడ్ని నా అంతరాత్మ సమాధానం చెప్పింది. నా ఆర్థికస్థితిని విమర్శిస్తూ కొలిగ్స్‌తో ఏవో నా గురించి అనడం కూడా నా అక్కసుకు కారణం.

సమన్లు వచ్చాయి. కోర్టుకి వెళ్ళాను. నా సాక్ష్యం యావత్తూ కంఠోపాఠంగా అప్పజెప్పి తృప్తిగా బోనుదిగాను. తర్వాత ముద్దాయి తనను డిఫెండ్ చేసుకుంటూ వాదించాడు. అది ఎలాగూ ఊహించిన విషయమే. కాని నన్ను ఆశ్చర్యపరచిన దల్లా ముసలిదాని ప్రవర్తన మాత్రమే. కాంతారావ్ సరైన మార్గాన్నే వస్తున్నట్టు తనే హారన్ విని కంగారుపడి అడ్డుగా వచ్చినట్టు చెప్పింది ముసల్ది. నా కళ్ళూ చెవులూ రెండింటినీ నమ్మలేకపోయాను.

కేసు కొట్టేశారు. కాంతారావ్ ఆమెకు కావలసిన డబ్బిచ్చి ఆమెచేతనే అబద్ధం పలికించాడని నే ఊహించాను.

మనం జంతువులంటే నాగరికంగా బ్రతకగలుగుతున్న మాట నిజమే. కాని న్యాయం విషయంలో మాత్రం కాదు. ఏ జంతువుకైనా అపకారం తలపెట్టిచూడు. అది ప్రతీకారం తీర్చుకుంటుంది మానవులు మాత్రం తమ కపకారంచేసినవాళ్లు అందించిన ప్రతిఫలానికి బదులుగా తమ హృదయాన్నే అర్పించేసి, న్యాయం నోరు మెదపకుండా చేసుకుంటున్నారు. ముసలిదాని అమాయకత్వానికే నేను బాధ పడేది. ముసలిదానివంటి వాళ్లు ఎంది రున్నారో లోకంలో!

ఒకసారి కారు యాక్సిడెంటుకు గురై మరణించిన కుర్రాడి తలిదండ్రులు గుర్తొచ్చారు పోయిన కొడుకు ఎలాగూ పోయాడు. ఇక ఎడిస్తే మాత్రం వస్తాడా! అనుకుని పార్టీతో సంజాయిషీపడి సొమ్ము పుచ్చుకుని వాళ్ళని వదిలేశారు. దాంతో కుంటుబడ్డ వాళ్ళ కుటుంబానికి కొంత చేయూత దొరికినమాట వాస్తవమేఅయినా బ్రతికున్న మనుషులు చనిపోయినకుర్రాడి ఆత్మ శాంతికి భంగం కలుగజేశారనే భావిస్తాను నేను.

కోర్టు ఆవరణలోని హాకర్ వద్ద, మన వడికోసం కాబోలు, ఓ జత రెడీమేడ్ బట్టలు బేరంచేస్తోంది ముసల్ది! ''రిచెడ్ ఉమన్'' మనసులో తిట్టుకుంటూ ముందుకు కదిలాను.

ప్రక్కనే స్కూటర్ చప్పుడు. అదే చిరునవ్వుతో హుషారుగా పోతున్నాడు.

ఈసారి తాత్కాలికంగానైనా అతన్ని జయించానన్న తృప్తి కూడా నాకు మిగల్లేదు.

---

● ''ఇది నీకు సంబంధించిన కాగితం కాదు అందుకని నీవు చేసిన సంతకాన్ని చెరిపేసి, అది చెరిపేసిన గుర్తుగా సంతకం చెయ్!'' అన్నాడొక ఆఫీసర్ గుమాస్తాతో.